తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
11 ఆగష్టు 2025
పేజీలు : 8
Follow :

## ముస్లింల ముసుగులో ఇస్లాం వ్యతిరేక శక్తుల నుంచి
# ఈమాన్ కాపాడుకోండి

- ఇస్లాంకు సంబంధం లేని కొత్త అంశాలను కుట్రలతో తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- నేనే ఇమామ్ మెహది.. నేనే ఈసా అంటూ ముస్లింలను తప్పుదోవ పట్టిస్తున్నారు
- ఇస్లాం వ్యతిరేకుల వీడియోలు నమ్మవద్దు
- మజ్లిస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ఉభయ రాష్ట్రాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మౌలానా షా జమాలురహ్మాన్ మిఫ్తాహి, మౌలాన అర్షద్ అలీ ఖాస్మి పిలుపు



**హుజురాబాద్, ఆగస్టు 10 (జనంసాక్షి):** నేటి సమాజంలో సోషల్ మీడియా వాడకం విపరీతంగా పెరగడం వల్ల, ఏది నిజమో, ఏది అబద్ధమో అర్థం కాక, ఉన్నతమైన చదువులు చదివిన ముస్లిం యువకులు, విద్యావంతులు, ముఖ్యంగా ఐటీ సెక్టార్ లో పనిచేసే ముస్లిం ఉద్యోగులు, సోషల్ మీడియాలో వస్తున్న ఇస్లాంకు సంబంధంలేని వీడియోలను ఫాలో కావొద్దని, ఇస్లాం వ్యతిరేక శక్తుల నుండి తమకు తాముగా జాగ్రత్తగా ఉండి, అల్లాహ్ పట్ల విధేయత చూపుతూ, తమ ఈమాన్ విశ్వాసాన్ని కాపాడుకోవాలని మజ్లిస్ తహఫుజ్ ఖత్మె నబువ్వత్ ఉభయ తెలుగు రాష్ట్రాల అధ్యక్షుడు మౌలానా షా జమాలు రహమాన్ మిఫ్తాహి, ప్రధాన కార్యదర్శి మౌలాన అర్షద్ అలీ ఖాస్మి ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని జామియా మస్జిద్ లో మజ్లిస్ తహఫుజ్ ఖత్మె నబువ్వత్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముఫ్తి ఫియాస్ మొహియుద్దీన్ ఆధ్వర్యంలో ప్రస్తుత సమాజంలో సోషల్ మీడియా వాడకం.. ముస్లింల ముసుగులో ఇస్లాం వ్యతిరేక శక్తుల పట్ల ముస్లింలను మేల్కొలపడం అనే అంశంపై ఒకరోజు ఆధ్యాత్మిక అవగాహన వర్క్ షాపు ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి ముస్లింలు, హుజురాబాద్ గ్రామీణ ప్రాంత ఇస్లామీయ ధార్మిక పండితులు 1200 మంది హాజరై విజయవంతం చేశారు. ఈ ఆధ్యాత్మిక వర్క్ షాపుకు ముఖ్యఅతిథిగా హాజరైన మౌలాన అర్షద్ అలీ ఖాస్మి మాట్లాడుతూ.. ఇస్లాంకు సంబంధంలేని పలు అంశాలను సోషల్ మీడియా వేదికగా ఇస్లాం పై బురద జల్లడం పనిగా పెట్టుకుని పాశ్చాత్య దేశాల కుట్రలతో ఫిత్నా గోహర్ షాహి, ఫిత్నా మీర్జా గులాం అహ్మదియ్యా ఖాధియాని, ఫిత్నా ఇంజనీర్ అలీ మీర్జా, ఫిత్నా షకీల్ బిన్ హనీఫ్, ముంకరీన్ హదీస్, ఫిత్నా ఫయాజియత్, ఫిత్నా జావిద్ అహ్మద్ ఘామిది వంటి ఇస్లాం కు సంబంధం లేని వ్యక్తులు ముస్లింల ముసుగులో సోషల్ మీడియాలో ఇస్లాం లో లేని పలు విషయాలను సరికొత్త మిగతా 7లో

**రాఖి పండగ పూట విషాదం**
## బోర్ వెల్ లారీకి బైక్ ఢీ యువకుడు మృతి



**ముస్తాబాద్ ఆగస్టు 10( జనం సాక్షి):** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన కొప్పు నరేష్ ( 27 ) ఆదివారం తన మోటార్ సైకిల్ పల్సర్ బండి పైన రాత్రి ముస్తాబాద్ కు వెళ్లి పెట్రోల్ పోయించుకుని తిరిగి ఇంటికి వస్తుండగా హనుమాన్ టెంపుల్ వద్ద బోర్ వెల్ లారీ డ్రైవర్ ఎలాంటి ఇండికేటర్స్,సూచికలు వేయకుండా బండి పార్కింగ్ చేయగా ఆ బండి రాత్రి సమయంలో కనపడకా కోప్పు నరేష్ తన బైక్ తో వెనక నుండి గుద్దుకొని తలకు, కడుపులో గాయాలు అయి చనిపోయాడని మృతుడి మరణానికి లారీని రోడ్డుపైన ఎలాంటి సూచనలు లేకుండా పార్కింగ్ చేసిన నరేష్ బంధనకల్ గ్రామానికి చెందిన అనునతనిపై కేసు నమోదు చేసి మృతుని తండ్రి రవి ఫిర్యాదు మేరకు విచారణ ప్రారంభించామని పోలీసులు తెలిపారు.

# గోదారిని ఎడారిగా మార్చిన ఘనత కాంగ్రెస్ సర్కార్ ది..

- కేసీఆర్ హయాంలో నిండుకుండలగా గోదారి..
- రేవంత్ పాలనలో రైతుల కళ్లల్లో కన్నీళ్లు..
- కన్నెపెల్లి పంప్ హౌజ్ నుండి నీటిని వెంటనే విడుదల చేయాలి ..
- మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కోరుకంటి చందర్..



**గోదావరిఖని, జనంసాక్షి :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రైతంగానికి సాగునీరు ఈ ప్రాంతానికి త్రాగునీరు అందించాలన్న మహా సంకల్పం తో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి గోదావరి నదిని నిండుకుండలగా మార్చి రైతుల కన్నీళ్లు తుడిచారని... 20 నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రైతంగానికి సాగునీరు అందించక రైతుల కంట కన్నీరు పెట్టిస్తూ రేవంత్ సర్కార్ అరిగొస పెడుతుందని... గొదావరి నదిని ఎడారిగా మార్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ గారు అన్నారు. రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణ శివారు గోదావరి నది ఇసుక లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇసుకలో బీఆర్ఎస్ నాయకులు క్రికెట్, ఖోఖో, కబడ్డీ ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో కేసీఆర్ సీఎం గా కొనసాగిన సమయంలో గోదావరి నిండుకుండగా ఉండేదని కాంగ్రెస్ సర్కారు గద్దెనెక్కిన తర్వాత నిండుకుండలా ఉన్న గోదావరి ఎడారిలా మారిందన్నారు. తాము ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో నిండుకుండలాగా ఉన్న గొదారినదిలో పడవల పోటీలు నిర్వహించామని గుర్తుచేశారు. గలగలా పారే గోదావరి నది కాంగ్రెస్ పాలనలో ఎడారిగా మారిందని ఆయన ఎద్దేవా చేశారు. రైతులకు ప్రజలకు సాగు, తాగు నీరు అందక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎన్నికలు సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని రేవంత్ రెడ్డి అబద్ధపు ప్రచారాలు చేస్తూ ప్రజలను, రైతులను నమ్మించి ఎన్నికల్లో గెలిచాక ప్రజలను నట్టేటా ముంచరన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రెండు ఫిల్లర్లు కుంగితే మరమత్తులు చెయకుండా రెవంత్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పై కేసీఆర్ గారిపై అక్కసుతో రైతులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నరన్నారు. పంటలు ఎండిపోకుండా ఇప్పటికైనా రైతులకు సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కన్నెపల్లే పంప్ హౌజ్ ను నుండి నీటిని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పోరేటర్లు కల్వచర్ల కృష్ణ వేణీ, గాదం విజయ బాదె అంజలి టిబిజికెఎస్ నాయకులు పర్లపల్లి రవి నూనె కోమురయ్య వడ్డెపల్లి శంకర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అచ్చే వేణు తోకల రమేష్ చెలకలపల్లి శ్రీనివాస్ నారాయణదాసు మారుతి కాల్వ శ్రీనివాస్ పీచర శ్రీనివాస్ జక్కుల తిరుపతి అల్లం అయులయ్య కేశవ గౌడ్ ఇరుగురాళ్ల శ్రావన్ చింటూ సట్టు శ్రీనివాస్ కలవేని రవీందర్ భాను చందర్ నూతి తిరుపతి గంపుల లక్ష్మి ఆర్శనపల్లి శ్రీనివాస్ బండారి ప్రవీన్ గుర్రం పద్మ సూజాత లక్ష్మి బుర్ర వెంకటేష్ ఆవునూరి వెంకటేష్ కిరన్ జీ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల క్రీడా స్ఫూర్తి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 10 (జనంసాక్షి)** :మానసిక ఉల్లాసానికి క్రీడలు ముఖ్యమని ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అంతడుపుల రామకృష్ణ, బైర శేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జర్నలిస్టులకు క్రీడల్లో భాగంగా మొదటి రోజు క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. క్రికెట్లో కట్ట సతీష్ జట్టు, సాక్షి రాజ్ కుమార్ జట్టు పోటీ పడగా టాస్ గెలిచిన కట్ట సతీష్ జట్టు తొలుత బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 12 ఓవర్లలో 89 పరుగులు చేసి మూడు వికెట్లను కోల్పోయింది. అనంతరం బ్యాటింగ్ చేసిన సాక్షి రాజు టీం 8 ఓవర్లలో 90 పరుగుల లక్ష్యాన్ని చేదించి విజయం సాధించారు. సాక్షి రాజు జట్టు 1 వికెట్ కోల్పోగా ఓపెనర్ గా బ్యాటింగ్ చేసిన 10 టీవీ కృష్ణ 53 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అంతడుపుల రామకృష్ణ, బైర శేఖర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 26, ఆగస్టు 15, జర్నలిస్టులకు నిర్వహించే క్రీడల్లో భాగంగా ఈ సంవత్సరం కూడా యధావిధిగా నిర్వహించామని తెలిపారు. నిర్విరామంగా ప్రతిరోజు వార్తలలో నిమగ్నమై ఒత్తిడికి గురవుతున్న జర్నలిస్టులకు ఈ పోటీలు ఉపశమనం కలిగిస్తాయని అన్నారు క్రికెట్ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా జర్నలిస్టుల క్రీడాల కోసం పోలీసు మైదానం కేటాయించిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్యకు, ఏ ఆర్ హెడ్ క్వార్టర్ పోలీసులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. క్రీడాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే క్రికెట్ మ్యాచ్ ను ఆర్గనైజింగ్ చేసిన కట్ట సతీష్, షేక్ హైమద్లకు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



## మీకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తా

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 10 (జనంసాక్షి)**వేములవాడలోని 17 వ వార్డుకు చెందిన పల్లపు శారద పూరి గుడిసెలో నివసించగా ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి ఇంటికి వెళ్లి గుడిసెను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది రోజుల క్రితం ప్రభుత్వ హాస్పిటల్లో నిర్వాసితులతో మాట్లాడగా వారికి వారం రోజుల్లోనే రేషన్ కార్డు ఇప్పియడం జరిగిందన్నారు.మొదటి విడతలో మీకు ఇందిరమ్మ ఇల్లు రాకపోయినప్పటికీ రెండో విడతలో కచ్చితంగా ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ మాజీ ఎంపీటీసీ నాగుల రాజు పాల్గొన్నారు.

## బి.సి. రిజర్వేషన్లపై కేంద్రంలో చట్టం తేవాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 10. (జనంసాక్షి).** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై చట్టం తేవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీ రిజర్వేషన్ అమలు కోసం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి వైఖరిని తప్పు పట్టారు. ముస్లింల పేరు చెప్పి బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవాలని చూస్తే సహించేది లేదని అన్నారు. తక్షణమే బీసీ రిజర్వేషన్లు 42 శాతం కల్పిస్తూ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్య(క మంలో గణేష్, రవి, రూప, శ్రీనివాస్, పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి దరఖాస్తు చేసుకోవాలి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 10 (జనం సాక్షి)** :జిల్లాలో అర్హత కలిగిన కుటుంబాలు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. అర్హత కలిగిన దరఖాస్తుదారులకు ఈ పథకం కింద 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాథమిక జీవనాధారాన్ని కోల్పోయిన కుటుంబాలకు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ఎఫ్బీయస్) వర్తిస్తుందని అన్నారు. ప్రాథమిక జీవనాధార వ్యక్తి మరణించినట్లయితే, అతని వయస్సు 18 ఏళ్లు పైబడి, 60 ఏళ్ల లోపు ఉండాలని సూచించారు. అర్హులైన వారు మీ-సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.అర్హత కలిగిన కుటుంబాలు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.

## నగరపలక సంస్థ కార్యాలయంలో రెవెన్యూ మేళా



**గోదావరిఖని, జనం సాక్షి** :వంద రోజుల కార్యాచరణ లో భాగంగా ఆది వారం రామగుండం నగర పాలక సంస్థ కార్యల యంలో రెవెన్యూ మేళా నిర్వ హించారు. ఇంటి పన్ను పునః సమీక్షించి తగ్గించాలని, యజమాని పేరు సవరణ చేయాలని పలువురు ధరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ రెవిన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీరు సీసాతో దాడి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 10 (జనం సాక్షి)** : రాఖీ పండగ పూట నగర ంలోని మూడవ డివిజన్ పరిధిలో గూపన్ పల్లిలో చిన్న విషయమై జరిగిన ఘటనతో నిందితులు మదన్ అదే గ్రామానికి చెందిన అనిల్, అనిల్ వాళ్ల అక్క చందిదీపిక, అనిల్ మిత్రుడు శైలేందర్ పై విచక్షణ క్రిహితంగా బీరు సీసా పగలగొట్టి ముగ్గురిపై కిరాతకంగా దాడీకి పాల్పడినట్లు రూరల్ ఎస్సై ఆరిఫ్ తెలిపారు. కిరాణా దుకాణం వద్ద అనిల్ వెళ్లగా అనుకోకుండా అనిల్ మిత్రుడు కాలు మదన్ కు తగలడంతో తాగిన మత్తులో విచక్షణ కోల్పోయి బీరు సీసా తీసుకొని దాన్ని పగలగొట్టి వారిపై దాడికి పాల్పడడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ఘటన సుమారు రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో జరిగిందని ఎస్సై వివరించారు. నిందితుడ్ని అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. నిందితుడు మదన్ అలియాస్ సన్నిపై 307 సెక్షన్ కింద అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేసినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. మరో వైపు పగిలిన బీరు సీసా దాడికి గురైన ముగ్గురిని చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్లు డివిజన్ బిజెపి చింత శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## మిత్రురాలు కుటుంబానికి ఆర్థిక సాయం



**రుద్రంగి ఆగస్టు 10 (జనం సాక్షి)**రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన దాసరి భూమేష్ అనే యువకుడు గత రెండు నెలల క్రితం గుండెపోటుతో మృతి చెందారు.మృతుడు భూమేష్ కు భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు.భూమేష్ ది నిరుపేద కుటుంబం కావడం, ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో అతని కుటుంబం దిక్కుతోచని స్థితిలోకి వెళ్లిపోయింది.ఈ విషయం తెలుసు కున్న 2007-2008 పదోతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు భూమేష్ కుటుంబానికి 52 వేలు ఫిక్స్ డిపాజిట్ బాండ్ పేపర్, 5 వేలు నగదు మరియు నిత్యావసర సరుకులు అందజేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ...మా స్నేహితురాలు అయిన దాసరి శ్రీవాణి కి మునుముందు ఏ ఆపద వచ్చిన ఆదుకుంటామని భరోసా ఇవ్వడం జరిగినది. దాతలు ముందుకు వచ్చి భూమేష్ కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రత్యేక బస్సుల పేరిట ఆర్టీసీ బాదుడు

### పండుగలు వస్తే పెరగనున్న ఆర్టీసీ చార్జీలు




**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 10 (జనంసాక్షి).**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీకి పండుగలు వచ్చిన అంటే ప్రయాణికుల వద్ద నుండి అందిన కాడికి దోచు కుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకము కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాలు ఏర్పాటు చేయడంతో పండుగ సీజన్లో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తు అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారు. వేములవాడ నుండి సికింద్రాబాద్ కు సూపర్ లగ్జరీ బస్సు రెగ్యులర్గా రూ 250 టికెట్ ధర ఉండగా,పండుగల సీజన్లో అదే సూపర్ లగ్జరీ బస్సు కు ఆన్లైన్ రిజర్వేషన్ ద్వారా రూ 390 వసూలు చేస్తున్నారు.ఈ విషయంపై వేములవాడ డిఎం ను వివరణ కోరగా అదనంగా ఒకటిన్నర ఫెయిర్ ఎక్కువ వసూలు చేస్తున్నామన్నారు. ఉదాహరణకు రూ 100 బస్సు టికెట్ ఉంటే అదనంగా రూ 50 కలిపి రూ 150 టికెట్ ఉంటుందన్నారు. ఈ క్రమంలో సికింద్రాబాద్ కు రూ 250 టికెట్ ఉండగా రిజర్వేషన్ చార్జీలతో రూ 390 అవుతుంద న్నారు. ఆర్టీసీ డిఎం ఆదేశాల మేరకే అలా చేస్తున్నామని ఆయన తెలిపారు.

## గోదావరిఖని శివాజినగర్ కూరగాయల మార్కెట్



**గోదావరిఖని, జనంసాక్షి** :రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాగూర్ సతీమణి, సాంఘిక సేవిక, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు మనాలి ఠాగూర్ , శివాజినగర్ కూరగాయల మార్కెట్ లో నిర్వహించిన పోచమ్మ బోనాల జాతరలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి భక్తులతో కలిసి బోనాలు సమర్పించి, ఆలయాలను దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో మహిళల పెద్ద సంఖ్యలో పాల్గొనడం గమనార్హం. ఈ సందర్భంగా మనాలి ఠాగూర్ మాట్లాడుతూ, “బోనాలు మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ప్రతీక. దేవీ అమ్మవారిని ఆరాధించడం వల్ల ప్రజల జీవితం ప్రశాంతంగా సాగుతుంది,” అని అన్నారు.ఆమెతో పాటు పలు వురు స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పూజారులను మరియు ఆలయ కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ అధ్యక్షులు తదితరులు ఉన్నారు.


# నిరుపేదలను ఆదుకోవడమే తాళ్లపల్లి ఆగయ్య గౌడ్ ఫౌండేషన్ లక్ష్యం



**సుల్తానాబాద్,ఆగస్టు 10(జనంసాక్షి) :** మండలం లోని మంచిరామీ గ్రామ, నిరుపేద యువతి వివాహానికి అండగా నిలిచాడు తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్. వివరాలలోకి వెళితే మండలంలోని మంచరామి గ్రామానికి చెందిన దళిత యువతి ఈరెల్లి సౌమ్య చాలానిరు పేద కుటుంబానికి చెందిన యువతికి, వివాహం నిశ్చయం కావడంతో తండ్రి ఈరెళ్ల చక్రవర్తి తల్లి లక్ష్మి రోజువారి కూలి పని చేసుకొని జీవిస్తున్నారు. ముగ్గురు ఆడపిల్లలు ఉన్న నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మీ చక్రవర్తి ల రెండో అమ్మాయి ఈరెల్ల సౌమ్య వివాహం ఆదివారం కనుకుల లోని గోపి కృష్ణ ఫంక్షన్ హాల్లో వివాహం జరుగుతుండగా,తాళ్లపల్లి మనోజ్ గౌడ్ కు వారి కుటుంబ దీన పరిస్థితిని పలువురు వివరించగా స్పందించిన తాళ్లపల్లి మనోజ్ గౌడ్ ఈ రెల్లిసౌమ్య వివాహ కానుకగా, మంచరామి గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి బీరువా అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పాల రామారావు మాట్లాడుతూ తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ తన 12 సంవత్సరాల సేవా కార్యక్రమాలలో ఇప్పటివరకు నిరుపేద యువతుల వివాహాలకు 226 బీరువాలను అందజేసి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. అంతేకాకుండా నిరుద్యోగ యువకుల కోసం క్రీడల్లో రాణించేందుకుగాను ఎంతోమంది యువకులకు ఆర్థికంగా చేయూతనిచ్చి ఆదుకున్నాడని స్పష్టం చేశారు. తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ విద్య వైద్యం ఉపాధి చూపించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని తెలిపారు. ఆపద ఎక్కడ ఉంటే తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ సేవలు అక్కడ కొనసాగుతాయని, తాళ్లపల్లి మనోజ్ గౌడ్ స్పష్టం చేయడం, మండలంలోమంచి సేవా కార్యక్రమాలతో ముందుకెళ్తున్నారని పాల రామారావు కొనియాడారు. అంతే కాకుండా సుల్తానాబాద్ మండలంలోని ఏ గ్రామంలో నైనా, నిరుపేద కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తాళ్లపల్లి ఆగయ్య గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ మాట్లాడుతూ తాను గత 12 సంవత్సరాలుగా మా నాన్నగారైన దివంగత తాళ్లపల్లి ఆగయ్య గౌడ్ పేరుమీద ఫౌండేషన్ ఏర్పాటు చేసి తనకు ఏమీ లేకున్నా, ఉన్నదాంట్లో నిరుపేదలకు సహాయ సహకారాలు అందజేయాలన్న లక్ష్యంతో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు మనోజ్ గౌడ్,స్పష్టం చేశారు.నిరుపేద యువతుల వివాహాలతో పాటు నిరుపేద విద్యార్థు లకు చేయూతనివ్వడం, నిరుపేదలు ఆసుపత్రులలో ఇబ్బందులు ఎదుర్కోవడం, నిరుద్యోగు లు ఉద్యోగాలు లేక దుర్భరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్న తరుణంలో తనను సంప్రదిస్తే వెంటనే సహాయక చర్యలు చేపట్టానని మనోజ్ గౌడ్ స్పష్టం చేశారు. మంచరామి గ్రామానికి చెందిన వివాహిత యువతి బంధువు తిప్పారపు లక్ష్మణ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి అండగా నిలుస్తున్న తాళ్లపల్లి ఆగయ్య గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేదలను ఆదుకొని సేవా కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పాల రామారావు ,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పూరేళ్ళ శ్రీనివాస్, గట్టయ్య, కర్రె కుమార్,భానుప్రకాష్,ఎల్లస్వామి గౌడ్,కనకం శేఖర్, చల్ల రామన్న, తిప్పారపు లక్ష్మణ్,చంద్రమౌళి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## నేటి మంత్రి శ్రీధర్ బాబు పర్యటనను విజయవంతం చేయాలి





**మంథని, (జనంసాక్షి) :** నేటి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులు ఎస్.ఎస్.అన్వర్, సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావులు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు కమాన్ పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనాన్ని రిబ్బన్ కట్ చేసి మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించనున్నారు. అనంతరం కేడీసీసీ బ్యాంక్ నూతన భవనాన్ని సైతం మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించనున్నారు. కమాన్ పూర్ మండలంలోని రైతులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయ కులు, ఇతర పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రి శ్రీధర్ బాబు పర్యటనను చేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## అయిత ప్రకాశ్‌ని పరామర్శించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని, (జనంసాక్షి) :** మంథని నియోజకవర్గం పరిధిలోని మల్హర్ మండలం వల్లెంకుంట గ్రామంలోతెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి మాతృమూర్తి ఇటీవల మరణించగా, మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఆదివారం పరామర్శించారు. ముందుగా ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట నాయకులు పేరవేన లింగయ్య, చంద్రు రాజమల్లు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మల్లికార్జున స్వామి బోనాల జాతర



**ముత్తారం ఆగస్టు 10(జనంసాక్షి)** ముత్తారం మండలం ఓడేడ్ గ్రామంలో శ్రావణ మాసం మల్లికార్జున స్వామి బోనాల జాతరను ఆదివారం రోజున అంగరంగ వైభవంగా జరిగింది.ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో నిర్వహించే ఈ వేడుకకు భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు .గ్రామ ప్రజలతోపాటు ఇతర గ్రామాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.మధ్యాహ్నం స్వామి వారికి పట్నాల కార్యక్రమం నిర్వహించగా భక్తులు బోనాలు సమర్పించుకున్నారు.స్వామి వారిని కమిటీ చైర్మన్ చిరిగొండ వేణు గోపాల్ రావు,వైస్ చైర్మన్ మొగిలి శ్రీనివాస్ యాదవ్,కమిటీ సభ్యులు కట్టేకొల మల్లయ్య,తీగల రాజేశ్వర్ రావు,ఇరిగేసి రవీందర్ రావు,మ్యారడగొండ సమ్మయ్య,బీరవెల్లి మురళి,మినుగు మల్లయ్య,తీగల శ్రీనివాస్ రావు తోపాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు

## ఖని సింగరేణి స్టేడియంలో కుక్కల బెడద నుండి ప్రజలకు రక్షణ కల్పించండి



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి స్టేడియంలో రోజు రోజుకి కుక్కల బెడద ఎక్కువైతుందని వాకింగ్ వాకింగ్ తో పాటు వివిధ రకాల వయ్యామాలు కోసం వచ్చే వారు శూనకాల గుంపులు గుంపులు గా వచ్చేసరికి వాటిని చూసి తీవ్ర భయభ్రాంతులకు గురైతున్నారని రామగుండం నగర పాలక సంస్థలోని సంబందించిన శాఖ అధికారులు స్పందించి కుక్కల బెడద నుండి ప్రజలకు రక్షణ కల్పించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు లిమద్దెల దినేష్‌లి అధికారులను కోరారు. కుక్కలు గుంపులుగా తిరుగుతూ, ప్రజలపై దాడి చేయడం లేదా ఇతర సమస్యలను కలిగిస్తాయని, ఇవి ప్రజల జీవనానికి, భద్రతకు ముప్పుగా మారుతాయన్నారు.

## బీసీ సమాజానికి జీవితం అంకితం చేసిన గొప్ప వ్యక్తి శివశంకర్



**మంథని, (జనంసాక్షి) :** మున్నూరుకాపు కులంలో జన్మించినా బీసీ సమాజం కోసమే పుంజల శివ శంకర్ తన జీవితాన్ని అంకితం చేశారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని మహనీయుల చౌక్ లో బీసీల నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి పుంజల శివ శంకర్, మాజీ ఎంపీ పూలన్ దేవి జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించి ఆయన పుంజాల శివ శంకర్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. 1929లో రంగారెడ్డి జిల్లా మామిడిపల్లిలో జన్మించిన ఆయన అనేక కష్టాలు ఎదుర్కొంటు విద్యాబ్యాసం పూర్తి చేశారన్నారు. మాజీ మంత్రిగా, గవర్నర్‌గా, సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా పనిచేసిన ఆయన బీసీ సమాజం కోసం పరితపించేవాడన్నారు. రాజ్యాధికారమే బహుజనులకు ముగింపని తన ఆత్మకథలో చెప్పారని ఆయన గుర్తుచేశారు. న్యాయమూర్తిగా మొత్తం చేయలేకపోతున్నామని, రాజ్యాధికారమే మార్గమని చెప్పినట్లు ఆయన వివరించారు. న్యాయబద్దంగా పోరాటం చేసి హక్కులను సాధించుకోవాలన్నదే శివ శంకర్ ఆలోచన అని, ఈ క్రమంలోనే ఏనాడు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా వ్యవహరించలేదని, నెహ్రూతో పాటు ముఖ్యమంత్రులు మోసం చేసినా పోరాటం ఆపలేదన్నారు. ఇప్పటి వరకు కాపు, బీసీ సామాజికవర్గం శివశంకర్ గురించి తెలుసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ సమాజం కోసం చివరి శ్వాసవరకు పోరాటం చేసిన మహనీయుల గురించి పదేళ్లుగా చాటి చెప్తున్నామని, అయినా బీసీలకు అర్థం కావడం లేదన్నారు. బీసీ సమాజం కోసం పరితపించిన శివశంకర్ విగ్రహాన్ని గొప్పగా ఆవిష్కరించి వారి చరిత్ర చాటి చెప్పాలనే ఆలోచన తమదన్నారు. అలాగే మాజీ ఎంపీ పూలన్ దేవి ఈ సమాజానికి గొప్ప సందేశం ఇచ్చిందని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని ఎదుర్కొంటూ అంతిమ లక్ష్యం చేరుకోవచ్చని చాటి చెప్పిందని, ఒక మహిళను కష్టపెడితే ఎంతకైనా తెగిస్తుందని, ఆటుపోటును ఎదుర్కొని అత్యున్నత స్థానమైన పార్లమెంట్‌లో కూర్చుందని ఆయన వివరించారు. భవిష్యత్ తరాలైనా బాంచెన్ బతుకులకు దూరం కావాలన్నదే తన ఆలోచన అని, ఆ దిశగానే ముందుకువెళ్తానని ఆయన స్పష్టం చేశారు.

## మున్నూరు కాపు మండల అధ్యక్షుడిగా.. మేకర్తి బిక్షపతి



**గంభీరావుపేట ఆగస్టు 10 (జనం సాక్షి):**మండల కేంద్రంలో ఆదివారం రోజు మున్నూరు కాపు మండల అధ్యక్ష ఎన్నికలో పదవిలో మేకర్తి బిక్షపతి ఎన్నికైనారు, ఆదర్శ మున్నూరు కాపు సంఘం లో నిర్వహించిన ఎలక్షన్లో మేకర్తి బిక్షపతి విజయం సాధించినారు, ఎన్నికలలో మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ఓటు వేయగా బిక్షపతి ఎన్నికైనారు, ఉపాధ్యక్షులుగా గండ్యదపు శంకర్ అడివయ్యా, రాజు, రామచంద్రం, ప్రధాన కార్యదర్శిగా, ఆయనేని బాబు, కోశాధికారిగా ప్రశాంత్, సంయుక్త కార్యదర్శిగా జిల్లాల మల్లయ్య ఎన్నికయ్యారు,ఈ కార్యక్రమంలో గంభీరావుపేట అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శులు సిరపరుపు రవి, సత్యనారాయణ, బోయినగారి లింగం మెకార్తి భాను చందర్, మల్లారెడ్డిపేట పొన్నాల హనుమాన్ కాస దేవయ్య, మల్లారెడ్డిపేట పంతం తిరుపతి జక్కు వెంకటి, గోరంటాల కొమ్మిశెట్టి శ్రీనివాస్ శ్రీనివాస్, లింగన్నపేట కాస హంత య్య ఆకుల శ్రీనివాస్, పొన్నాల పల్లె పొన్నాల బుచ్చయ్య, జిల్లాలపల్లి మేళ్ల ముత్తయ్య, పల్లె అంజయ్య, ముస్తఫా నగర్ చిలుక నరసింహులు చిలక నందం, నాయిని దేవరాజు నాయని దశరథం,సంఘ సభ్యులు మాజీ మండల అధ్యక్షులు, పాల్గొన్నారు

# ఘనంగా బోనాల పండుగ



**పిట్లం,ఆగస్ట్10,(జనం సాక్షి)** మండల కేంద్రంలో బారెడి పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు.గడి హనుమాన్ ఆలయం నుండి శివసత్తుల,పోతురాజుల నృత్యాల మధ్య బోనాలతో మహిళలు బారెడి పోచమ్మను దర్శించుకున్నారు.ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో ఈ బోనాల పండుగను నిర్వహిస్తామని గ్రామ పెద్దలు తెలిపారు.ఉదయం అమ్మవారికి పూజలు నిర్వహించారు.పాడి,పంటలు సమృద్ధిగా పండాలని ,ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారి బోనాలు నిర్వహిస్తామని తెలిపారు.బోనాల అనంతరం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.అమ్మవారిని జుక్కల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు,భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శించిన
## కేడీసీసీ బ్యాంక్ జిల్లా వైస్ చైర్మన్ పింగిలి రమేష్



**వీణవంక ఆగస్టు 10 (జనం సాక్షి)** వీణవంక జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వీణవంక మండలంలోని వల్భాపూర్ గ్రామానికి చెందిన మారముళ్ళ కొమురయ్య తండ్రి చంద్రయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మృతి గల కారణాలు కేడీసీసీ బ్యాంకు జిల్లా వైస్ చైర్మన్ పింగిలి రమేష్ అడిగి తెలుసుకున్నారు.వారి వెంట అడితిదారుల సంఘం మాజీ అధ్యక్షులు ఎగిత అశోక్,అడి త్తిదారుల సంఘం అధ్యక్షులు రాజేశ్వర్ రావు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సల్పాల శ్రీనివాస్, సదానందం,జవ్వాజి అఖిల్,రాకేష్,తోపాటు తదితరులు పాల్గొన్నారు

# కల్లుర్కి నుండి మల్లారం గుట్ట వరకు పాదయాత్ర



**బోధన్, ఆగస్టు 10 ( జనంసాక్షి ) :** కల్లుర్కి గ్రామంలో పవిత్ర శ్రావణ మాసంలో భాగంగా ప్రతీ సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా కల్లుర్కి గ్రామం నుండి మల్లారం గుట్ట వరకు ఆదివారం పాదయాత్రను నిర్వహించారు. ఈ పాదయాత్రలో భక్తులు ఎంత ఉత్సాహంతో, ఉల్లాసంతో కాలినడకన భక్తులు బయల్దేరడం జరిగింది. కలినడకాగా వెళ్ళే భక్తులకు రాజన్న ఎక్స్ రోడ్ వద్ద మేడపాటి ప్రకాశ్ రెడ్డి భక్తులకు అల్పాహారం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు మనోహర్ పిడిసి, చైర్మన్ గాధ మాజీ ఉపసర్పంచ్ గాద శ్రీనివాస్, ఎంపిటిసి లక్ష్మి రాజన్న, గ్రామ పెద్దలు రామ్, జి భాస్కర్ రెడ్డి, మొగులయ్య, శివ, అశోక్, బాలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను కలసిన
## ఎడపల్లి మాజీ ఎంపీపీ



**ఎడపల్లి, ఆగస్టు 10 ( జనంసాక్షి ) :** తెలంగాణ ప్రదేశ్ కా ంగ్రెస్ కమిటీ అధ్య క్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను ఎడపల్లి మం డల మాజీ ఎంపీపీ రాచర్ల భాస్కర్ రాజ్ హైదరాబాదు నివాసంలో మ ర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మాజీ ఎంపీపీ భాస్కర రాజు తో పాటు సీనియర్ నాయకులు రాజు గుప్త, రామా గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో మృతి చెందిన మాజీ సింగరేణి కార్మికుడు



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 10 (జనంసాక్షి) :** పట్టణములో అందరికీ సుపరిచితుడైన మాజీ సింగరేణి గని కార్మికుడు ప్రస్తుతం పాత శిశుమందిర్ స్కూల్ ఎదురుగా రాజు టిఫిన్ సెంటర్ నిర్వాహకులు మద్దునూరు కృష్ణంరాజు ఆదివారం కరీంనగర్‌లోని ఆదర్శ హాస్పిటల్‌లో ఆదివారం చికిత్స పొందుతూ హఠాత్తుగా గుండెపోటు రావడంతో తుది శ్వాస విడిచారు. గత 40 సంవత్సరాలుగా కాలనీలో ఉంటూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ అందరి ప్రేమగా పలకరించే కృష్ణంరాజు తన చిన్నతనంలోనే ప్రస్తుత మురళిచౌక్ నందు వారి తండ్రితో ఆ రోజుల్లోనే హొటల్ నడుపుతూ ప్రతి ఒక్కరికి తన హొటల్ ద్వారా ఆకలి తీర్చాలని తపన ఉండేది. అదే విధంగా కాలనీలో సింగరేణి క్వార్టర్ల నిర్మా ణంలో సైతం కాంట్రాక్టర్‌గా తనవంతు పాత్ర ఉందంటూ స్థానికులు తెలపడం జ్ఞానపకాలు చేసుకోవడం జరిగింది.తన సింగరేణి కార్మిక ఉద్యోగం పదవి విరమణ ఆనంతరం మరల తనకి ఇష్టమైన హొటల్ వ్యాపారాన్ని స్థానిక ఎనిమిదో కాలనీలోని పాత సరస్వతి శిశు మందిర్ స్కూల్ ఎదురుంగా తన నివాసంలోనే రాజు టిఫిన్ సెంటర్‌ను ఏర్పాటు చేసుకొని ప్రతిరోజు ఉదయం అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ టిఫిన్ సెంటర్ నడుపుతున్నటువంటి ఆయన మరణించడం దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ సందర్భంగా కృష్ణంరాజు స్నేహితులు, 8వ కాలనీ ప్రముఖులు మాట్లాడుతూ ఎలాంటి కల్మషం లేని స్వచ్ఛమైన మనసు గల వ్యక్తి మన నుండి దూరం కావడం చాలా బాధాకరమైన విషయమన్నారు. పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని. అదే విదంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# నేడు సొంత ఇలాఖాలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటన



**మంథని, (జనంసాక్షి) :** తన సొంత ఇలాఖా అయిన మంథని నియోజకవర్గంలో సోమవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పర్యటించనున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం 12-00 గంటలకు కమాన్ పూర్ మండలములో 65 లక్షల నిధులతో నిర్మించిన నూతన పిఎసిఎస్ భవనాన్ని, 79 లక్షలకు నిధులతో నూతన జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ కమాన్ పూర్ బ్రాంచ్ భవనాన్ని ప్రారంభోత్సవం చేయనున్నారు. మధ్యాహ్నం 12-30 నిమిషాలకు మంథని మండలం చిల్లపల్లి గ్రామం వద్ద తెలంగాణ రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి 6.93 లక్షలతో 5 ఎకరాల స్థలంలో నిర్మించబోతున్న 2 గోదాములకు శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 1-00 గంటలకు మంథని మండలం గుంజపడుగు గ్రామం వద్ద 2.90 కోట్లతో పీఎం కుసుమ్ మంథని పిఎసిఎస్ వారి సోలార్ పవర్ ప్లాంట్ శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 2-00 గంటలకు మహ ముత్తారం మండలంలో 2 కోట్ల 30 లక్షలతో నిర్మించిన కేజీబీవీ జూనియర్ కాలేజ్ భవన ప్రారంభం,అక్కడే పోలారం, కొర్లకుంట, మహబూబ్ పల్లి, నిమ్మగూడెం, ములుగు పల్లి, మాదారం, బోర్ల గూడెం నూతన గ్రామ పంచాయతీ భవనాలకు, 6 అంగన్వాడీ నూతన భవనాలకు,70 లక్షల సిఆర్ఆర్ రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 3-30 నిమిషాల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బిఎల్ఎం గార్డెన్ లో మహా ముత్తారం, కాటారం, మల్హర్ రావు, మాహదేవ్ పూర్, పలిమెల ఐదు మండలాల రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డు పంపిణీ,5 మండలాల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల లబ్ధిదారులకు, మహ ముత్తారం కళ్యాణ లక్ష్మి చెక్కు లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. మెడిగడ్డ గోదావరి లో ప్రమాదవశాత్తు మరణించిన ఆరుగురికి లక్ష రూపాయల వారి కుటుంబ సభ్యులకు నష్టపరిహారం పంపిణీ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా చేయనున్నారు. సాయంత్రం 4-30 నిమిషాలకు కాటారం గ్రామ పంచాయతీ పక్కన సిఎస్ఆర్ 36 లక్షలతో శ్రీపాద చిల్డ్రన్ పార్క్, ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవం, మద్దులపల్లి, ధర్మసాగర్, అంకుసాపూర్, రేగులగూడెం, కాటారం లో నూతన గ్రామ పంచాయతీ భవనాలకు, 7 అంగన్వాడీ నూతన భవనాలకు శంకుస్థాపన చేయనున్నారు. సాయంత్రం 5-00 గంటలకు కాటారం వ్యవసాయ మార్కెట్ నూతన చైర్మన్ మరియు పాలకవర్గ ప్రమాణ స్వీకారం, సన్మాన (అయ్యప్ప టెంపుల్ కమ్యూనిటీ హాల్ లో ) కార్యక్రమంలో పాల్గొననున్నారు.

# ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక



## కథలాపూర్ మండల కేంద్రంలో ఇళ్లను పరిశీలించిన ప్రభుత్వ విప్

**కథలాపూర్,ఆగస్టు 10 (జనం సాక్షి )**ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.ఆదివారం కథలాపూర్ మండలం కలికోట,పొతారం గ్రామంల్లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.వారు మాట్లాడుతూ కలికోట గ్రామంలో 7, పోతార%శీ% గ్రామంలో 12 ఇల్లు నిర్మాణ దశలో ఉన్నాయని ఇప్పటికే బేస్ మెంట్ పూర్తి చేసుకొని నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని అన్నారు.రాష్ట్రంలోని నిరుపేదలు, గూడు లేనివారు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించిందనీ తెలిపారు.గత ప్రభుత్వం పది సంవత్సరాలపాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేయలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పినట్లుగా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చెసి నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందనీ తెలిపారు లబ్ధిదారులు మాట్లాడుతూలిగతంలో ఇందిరమ్మ కాలంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, గత పది సంవత్సరాల్లో గృత ప్రభుత్వం డబ్బులు బెడ్ రూమ్ఇల్లు ఇస్తామని ఒక్క ఇల్లు కూడా కట్టి ఇవ్వలేదని వాపోయారు.. మళ్లీ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో నేడు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.ఇందిరమ్మ ఇల్లు పథకం పేదోడికి గొప్ప వరం లాంటిదనీ అసలు ఉండటానికి ఇల్లు లేని వారికి ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంతో సొంత ఇల్లు ఉందన్న సంతృప్తి కలుగుతోందన్నారు.ఇప్పటకి బేస్మెంట్ నిర్మాణం పూర్తయిన వాటికి రూ.లక్ష రూపాయల బిల్లు వచ్చింది. మాకు ఈ అవకాశాన్ని కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు.

# బోధన్ మండలంలో ఎంపీ నిధులతో పనులు



**బోధన్, ఆగస్టు 10 ( జనంసాక్షి ) :** నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ మంజూరు చేసిన ఎంపీ ల్యాడ్స్ నిధుల తో చేపట్టనున్న అభివృద్ధి పనులను ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ మేరకు బోధన్ మండలంలోని మినార్ పల్లిలోని సేవాలాల్ గుడి ప్రహరీ గోడకు మూడు లక్షల రూపాయలు, అమ్దాపూర్ గ్రామంలో ఓపెన్ జిమ్ కొరకు నాలుగు లక్షల రూపాయలు, రాంపూర్ గ్రామంలో మహిళా భవనం కొరకు మూడు లక్షల రూపాయలతో చేపట్టనున్న పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశానికి పల్లెలు పట్టుకొమ్మలు అని అందుకే ఎంపీ అరవింద్ గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మోస పూరిత హామీలు ఇచ్చి మోస పూరిత మాటలు చెప్పుతూ పబ్బం గడుపుతున్నారని, రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని, రానున్న ఎన్నికల్లో బీజేపీ పార్టీ జడ్పీ చైర్మన్ ను కైవసం చేసుకుంటామన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీల, సర్పంచ్ లు గెలుచుకుంటామని అన్నారు. వారి వెంట బీజేపీ నియోజకవర్గం కన్వీనర్ కూరెళ్ల శ్రీధర్, బీజేపీ బోధన్ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్, బోధన్ పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్, సాలూర మండల అధ్యక్షులు గంగాధర్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు జంగం వెంకటేష్, దొనకంటి లక్ష్మారెడ్డి, మండల కార్యదర్శి బోనేకర్ సౌందర్యకిరణ్, మాజీ అధ్యక్షులు మనోహర్, మాజీ ప్రధాన కార్యదర్శి జిల్కరి ప్రవీణ్, మాజీ సర్పంచ్ సిర్ప మంజుల, మాజీ ఎంపీటీసీ లక్ష్మి రాజన్న, సీనియర్ నాయకులు చీలం భాస్కర్ రెడ్డి, న్యాలం శ్రీనివాస్, వివిధ గ్రామాల అభివృద్ధి కమిటీ సభ్యులు, శక్తి కేంద్రం ఇంచార్జిలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, ప్రజలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను గతంలో బిఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు పాల్పడుతోంది



**రుద్రంగి ఆగస్టు 10 (జనం సాక్షి)**రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కర్ణావత్తుల వేణు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ నిర్వహించారు.దీనికి ముఖ్య అతిథిగా హర్ గర్ తిరంగ యాత్ర జిల్లా కో- కన్వీనర్,బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్ హాజరయ్యారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ...హార్ ఘర్ తిరంగా ద్వారా ప్రజలలో జాతీయ భావం పెంపొందించాలానే ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోడీ హర్ గర్ తీరంగా యాత్ర చేపట్టాలని అన్నారు.స్వాతంత్రం కోసం మహనీయులు చేసిన పోరాటాలని స్మరించుకుంటూ, వారి జీవితాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరిలో దేశం పట్ల,జాతీయ జెండా పట్ల పౌరులలో జాతీయ భావం పెంచే ఆలోచనతో,మహనీయుల విగ్రహాలను సుద్ది చేయాలని,వారు భారతమాత కోసం వారి జీవితాలను త్యాగం చేశారు,వారిని స్మరించుకుని జాతీయ భావం పెంచడం కోసం చేసిన కార్యక్రమం అని అన్నారు.అలాగే యూరియా పంపిణీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియాను రాష్ట్ర ప్రభుత్వనికి సరఫరా చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఇచ్చిన నివేదిక కంటే అదనంగా 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ను కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం యూరియాను బ్లాక్ లో అమ్ముకుంటు రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు.రైతులు ఇబ్బంది పడి తమ ఆవేదనను మీడియా ముఖంగా వ్యక్త పరిస్తే మళ్ళీ రైతులను బెదిరించి తప్పుడు మాట్లాడించడం గతంలో బి అర్ ఎస్ ఇపుడు కాంగ్రెస్ పార్టీ చేస్తుందని,అలా రైతులను బెదిరించి మాట్లాడిం చాల నిచూస్తే వారు గమనిస్తున్నారని,యూరియా కొరత లేకపోతే రైతులు ఎందుకు క్యూ లైన్ లో గుంపులుగా ఉంటున్నారని ప్రశ్నిం చారు.గతంలో బిఆరెస్ ప్రభుత్వం చేసిన తప్పులనే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని అన్నారు.ఇప్పటికైనాకాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతులకు యూరియా ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశార.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పడాల గణేష్,మల్యాల శ్రీనివాస్,గండి శ్రీనివాస్,మొగుళ్ళ శ్రీహరి,భుక్య నరేష్,తాళ్లపల్లి బాల కిషన్ రావు,దర్శనం లింగయ్య,బలగం శ్రీధర్, అల్లూరి రవీందర్ రెడ్డి, మంచె వసంత్ , బాసని దయానం దం,గసికంటి వెంకటి,అజ్మీరా నరేష్,పండుగ సంతోష్,పల్లి మనోజ్, అక్కెనపల్లి నర్సింగరావు,పండుగ గంగాధర్,మల్యాల కారుణ్య, పల్లిం కొండ ప్రభాకర్,పల్లి సాత్విక్ పాల్గొన్నారు.

## భక్తులకు పండ్లు పంపిణీ చేసిన ఎస్ఐ



**పెద్ద కొడప్గల్ ఆగస్టు 10 (జనంసాక్షి):** జుక్కల్ మండలంలోని లాడేగావ్ గ్రామం నుంచి పిట్లం మండలంలోని చిన్న కొడప్గల్ శ్రీరామలింగేశ్వర ఆలయానికి భక్తులు పాదయాత్రగా వెళ్తున్నారు. ఈ విషయాన్ని గమనించిన పెద్ద కొడప్గల్ ఎస్ఐ అరుణ్ కుమార్ భక్తులకు పండ్లు, వాటర్ బాటిల్, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. పాదయాత్రగా దైవదర్శనం చేసుకోవడం సంతోషం కలిగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, భక్తులు ఉన్నారు.

## మొక్కజొన్నలో కలుపు నియంత్రణ పై అవగాహన

### అధిక దిగుబడి సాధించేందుకు నిపుణుల సూచనలు




**సదాశివనగర్ ఆగస్టు 10 (జనం సాక్షి)** సదాశినగర్ మండలం మల్లన్న గుట్ట అశోక్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం మొక్కజొన్నలో కలుపు నియంత్రణకు సరైన సమయం కదుపుదశ పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గోద్రెజ్ ఆగ్రోవేట్ మొక్కజొన్న రైతుల కోసం రూపొందించిన కలుపు నివారణలో ఆషిటాక ఎలా ఉపయోగించాలో వివరించారు . దీని ద్వారా మొక్కజొన్న పంట ఆరోగ్యంగా సురక్షితంగా ఉంటుందని వివరించారు. విత్తనం అలికిన 15 నుండి 20 రోజుల మధ్యలో మరియు కలుపు రెండు నుండి నాలుగు ఆకుల దశ లో ఉన్నప్పుడు దీనిని వాడాలని సూచించారు. మొక్కజొన్నలు జొన్న గడ్డి నివారించబడుతుంది. ఈ సందర్భంగా పలువురు జపాన్ దేశస్తులు రైతులకు పంట రక్షణ, అధిక దిగుబడి, పంటలో కలుపు నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మొక్కజొన్న పంటలో కలుపు నివారణ కొరకు కళాకారులు చేసిన నాటిక రైతులను ఆకట్టుకుంది . సదస్సు ద్వారా నిజామాబాద్ కామారెడ్డి జిల్లాలకు చెందిన పలు మండలాల రైతులు పాల్గొని అవగాహన పెంపొందించుకున్నారు. రైతులు పాల్గొన్నారు.

## సమావేశంలో పాల్గొన్న ఓబీసీ నాయకులు

### చట్టసభల్లో బీసీ లకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలి



**చొప్పదండి, ఆగస్ట్10 (జనం సాక్షి ):** బీసీ లకు జనాభా ప్రాతిపదికన చట్ట సభల్లో సరైన ప్రాతినిధ్యం కల్పించాలనీ పలువురు వక్తలు కోరారు. చొప్పదండి గీర్వాణి bed కళా శాలలో నిర్వహించిన సమావేశం లో పాల్గొని మాట్లాడారు. బీసీ లు అందరూ ఐకమత్యం తో కలిసి మెలసి ఉండి రాజ్యాధికారరాణించాలని ఇందుకు ప్రతి ఒక్కరూ సమాయత్తం కావాలని సూచించా రు. అనంతరం ఓబీసీ ల పోరుబాట పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు చిలుక రవీందర్, వాసల రమేష్, తౌటు మురళీ, మాజీ జడ్పీటీసీ సభ్యులు ఇప్పనపెల్లి సాంబయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎలిగేటి తిరుపతి, నాయకులు మునిగల సుధాకర్, ఎన్నం మనోహర్, నాగభూషణం, రాజేశం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమర్శించిన మాజీ ఎమ్మెల్యే



**సదాశివ నగర్ ఆగస్టు 10 (జనం సాక్షి )** మండలంలోని లింగంపల్లి గ్రామ ర్యాక బాలకిషన్ గారి తండ్రి రాజయ్య గారు ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ మాజీ ఎమ్మెల్యే గారి వెంట బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్



**వేములవాడ గ్రామీణం(జనంసాక్షి):**వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా గతంలో ఇందిరమ్మ రాజ్యంలో తన చిన్న కొడుకు కు ఇల్లు మంజూరై ప్రస్తుతం అదే ఇంట్లో ఉంటున్నామని, మళ్లీ ఇన్ని సంవత్సరాలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో తన పెద్ద కొడుకుకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని ఆయనతో లబ్ధిదారు పేర్కొంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ నిత్యాన్నదానానికి ఐటీ ఉద్యోగి విరాళం



**వేములవాడ (జనంసాక్షి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నిత్యాన్నదాన చారిటబుల్ ట్రస్ట్‌కు లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన ఐటీ ఉద్యోగి కట్టంగూర్ రాజ వంశీధర్ రెడ్డి కుటుంబ సభ్యులైన అందె మహిత రెడ్డి, కట్టంగూర్ రాజసుద్రవ్ రెడ్డి, కట్టంగూర్ శ్రీ రీధిరెడ్డిలతో కలిసి ఒక లక్ష ఒక రూపాయి (1,00,000) విరాళంగా అందజేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ విరాళాన్ని దేవస్థాన సహాయ కార్యనిర్వహణాధికారి జి. అశోక్ కుమార్ అందజేయగా వారితో పాటు సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్ , డొనేషన్ కౌంటర్ క్లర్క్ శ్రీమతి రుద్ర సమీర ఉన్నారు.

## అల్ఫోర్స్ హైస్కూల్ లో ఘనంగా
# జాతీయ విద్యా విధానంపై అవగాహన సదస్సు

**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 10 (జనంసాక్షి) :**
ప్రస్తుత పోటీ ప్రపంచంలో సమాజంలో వెలువడుతున్న మార్పులకు అనుగుణంగా విద్యా విధానంలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఎంతగానో ఉందని, ఉపా ధ్యాయులు వాటి పట్ల విశ్లేషణాత్మకంగా వ్యవహరించా లని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ హై స్కూల్ (సీబీఎస్ఇ) లో ఏర్పాటు చేసినటువంటి జాతీయ విద్యా విధానం పై నిర్వహించినటువంటి అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యా యుడు విద్యా విధానం పట్ల సమగ్ర అవగాహన కలిగి ఉండా లని విద్యా విధానంలో చోటు చేసుకునేటువంటి మార్పు లకు అనుగుణంగా బోధించాలని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వారు విద్యావిధానాన్ని సులభతరంగా చేయడానికి ప్రవేశపెట్టినటువంటి జాతీయ విద్యా విధానం ఎంతగానో దోహదపడుతుందని, విద్యా వ్యవస్థను పటిష్ట పరచడానికి ఇది చాలా ఉపకరిస్తుందని వారు తెలిపారు. విద్యా విధానంలో చోటుచేసుకునేటు వంటి సమూల మార్పులకు అత్యుత్తమ విద్యను అందిం చడమే లక్ష్యంగా ఈ ప్రణాళికలను చాలా వ్యూహాత్మకంగా విశ్లేషణాత్మకంగా నిపుణులతో చర్చించిన తర్వాత ప్రవేశపెట్టడం జరిగిందని వారు తెలిపారు.




విద్యార్థులకు అనువైన పద్ధతులలో బోధన అందించవలసిన అవసరం ఎంతగానో ఉందని ముఖ్యంగా సృజనాత్మకంగా కొత్త కోణంలో వారికి బోధించాలని చెప్పారు.కార్యక్రమానికి విచ్చేసినటువంటి రిసోర్స్ పర్సన్స్ ఎన్.ఎస్.శ్రీనివాస్ ,సంజీవ్ కుమార్, మాట్లాడుతూ విద్యా విధానంలో వస్తున్నటువంటి మార్పులను ఉపాధ్యాయులకు తెలియ ంజేయడానికై విషయాలను విశ్లేషణాత్మకంగా విద్యార్థు లకు తెలియజేయడానికి సమాజంలో వెలువడుతున్న మార్పులు కనుగుణంగా ఉపాధ్యాయులు పలు అంశాల్లో శిక్షణ పొందాలని శిక్షణలో నేర్చుకున్నటువంటి విషయా లను తరగతి గదిలో సక్రమంగా అమలుపరచడమే కాకుండా విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించే బాధ్యత సైతం తీసుకోవాలని వారు తెలిపారు. నేటి పోటీ ప్రపంచం లో అనేక మార్పులు చోటు చేసు కుంటున్నాయని ఈ మార్పులను అన్నిటిని కూడా పరిగణలోకి తీసుకొని ఉపాధ్యాయులు విషయాలను బోధించే పద్ధతులను సైతం మార్చు కోవాలని వారు సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు సృజనాత్మకంగా నూతన విద్యా విధానం ద్వారా బోధించడం చాలా హర్షించదగ్గ విషయమని పాఠశాలలో అన్ని మనలను కల్పించి విద్యార్థులను అభివృద్ధి పరచడం చాలా ఆదర్శనీయమని కొని యాడారు. అవగాహన సదస్సులో భాగంగా నిర్వహించి నటువంటి పలు కార్యక్రమాలు ఆలోచింపచేసాయి. ముఖ్యంగా చిన్నపిల్లలకు నేర్పించే విద్యా విధానం చాలా ఆకర్షణీయంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సీబీఎస్ఇ రిసోర్స్ పర్సన్స్ ఎన్ఎస్ శ్రీనివాస్, నాంపల్లి సంజీవ్, పాఠశాల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన వెంకటకిష్టయ్య

**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 10 (జనంసాక్షి) :**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రభుత్వ డైవర్ల సంఘం ఎన్నికల నోటిపికేషన్ 2025 జులై 27న ఇవ్వడం జరిగింది. అదే విధంగా 2025 ఆగస్టు 10వ తేది ఆదివారం రోజున ఎన్నికల అధికారుల ఆధ్వర్యంలో నామినేషణ స్వీకరించడం జరిగింది. ఎన్నికల అధికారి గా ఎండి.జహంగీర్ అలి, అసిస్టెంట్ అధికారులు గా ఎండి.సాబీర్, రెండవ ఎన్నికల అధికారి గా కె. భాస్కర్ లు తెలంగాణ ప్రభత్వ డ్రైవర్ల జిల్లా శాఖ ఎన్నికల అధికారుల ఆధ్వర్యంలో నామినేషన్లు జరిగినది. ఈ ఎన్నికలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల అధ్యక్ష పదవికి మూడు నామినేషన్లు వచ్చినవి. వారిలో మొదటి వ్యక్తి వేంకటకిష్ణయ్య , రెండవ వ్యక్తి యు. వెంకటయ్య, మూడవ వ్యక్తి అబ్దుల్ షకీల్ నామినేషన్ వేశారు. ఇందులో రెండు నామినేషన్ల లో యు. వెంకటయ్య , అబ్దల్ షకిల్ నామినేషన్ల ఇతర కారణల వలన ఉపసంహరించుకున్నందున కె. వెంకటకిష్టయ్య ని ఎకగ్రీవంగ ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల అధికారులు ఎండి.జహంగీర్, అసిస్టెంట్ అధికారులు ఎండి.సాబీర్, కె. భాస్కర్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల సంఘం భాద్యులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఆదివారాహ క్షేత్రంలో శ్రావణ సందడి
### స్వామివారి దర్శనానికి పోటెత్తిన భక్తజనం



**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఆదివరాహ స్వామి ఆలయంలో ఆదివారం శ్రావణ సందడి నెలకొంది. శ్రావణమాసం అందులో ఆదివారం కావడంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది తగు చర్యలు చేపట్టారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

నాగిరెడ్డిపేట్,ఆగస్టు 10 జనం సాక్షి
మండలంలోని గోపాల్పేట్ గ్రామంలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతుండడంతో నమ్మదగిన సమాచారంతో పేకాట స్థావరంపై దాడి చేసినట్లు స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.పేకాట ఆడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారినుండి 1610 పది రూపాయలు మూడు సెల్ ఫోన్లు సీజ్ చేసినట్లు తెలిపారు.అలాగే ఎవరైనా పేకాట ఆడినట్లయితే చర్యలు తప్పవని ఎస్సై భార్గవ్ గౌడ్ హెచ్చరించారు.



# పేద విద్యార్థికి ఆర్థిక సాయం

✧విద్య ద్వారా ఉన్నత శిఖరాలు
✧ర్యాంకర్ మహేష్ కు రూ. 5.22 లక్షల సాయం
✧బ్యాంక్ డిపాజిట్ సర్టిఫికెట్ అందజేత
✧మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 10 (జనంసాక్షి)**
విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చునని మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో నీట్ లో జాతీయస్థాయిలో 17వ ర్యాంకు సాధించిన గంగిపల్లి గ్రామానికి చెందిన మార మహేశ్ అనే విద్యార్థికి విరాళాల ద్వారా సేకరించిన 5.22 లక్షల రూపాయల డిపాజిట్ సర్టిఫికేట్ ను ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఉట్కూరి నరేందర్ రెడ్డి చేతుల మీదుగా ర్యాంకర్ మహేశ్ కు అందించిన కార్యక్రమంలో సతీమణి డాక్టర్ అనూరాధ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ... విద్యార్థులు కష్టపడి చదివినప్పుడే విద్యలో రాణిస్తారని, తద్వారా జీవితంలో ఉన్నతమైన జీవితం గడుపుతారన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులు మాత్రమే ర్యాంకులు సాధిస్తారనే ప్రచారంలో వాస్తవం లేదని, ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా పని చేస్తున్న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదవే విద్యార్థులు జాతీయ స్థాయిల్లో రాణిస్తున్నారని, నీట్ లో జాతీయ స్థాయిలో 17వ ర్యాంకు సాధించిన మార మహేశ్ ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. దేశంలోనే పేరెన్నికగన్న తమిళనాడులోని తిరుచాపల్లి కళాశాలలో ఆర్కిటెక్ విభాగంలో చేరబోతున్న మహేష్ ను ఎమ్మెల్యే అభినందించారు. చదువుల్లో రాణిస్తున్న పేద విద్యార్థులకు చేయూతనివ్వాల్సిన అవసరం మనందరిపైన ఉందన్నారు. విద్యార్థుల చదవుకు పేదరికం అడ్డు కాకూడదని ఆయన అభిప్రాయపడ్డారు. మహేష్ కు ఆర్థిక సహాయమందించిన ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. మహేష్ చదువుల్లో మరింత రాణించాలని, భవిష్యత్తుల్లో ఇతరకు సాయపడే విధంగా ఎదగాలని, అందరికీ ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆకాంక్షించారు.

ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఊట్కూరి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాల, కళాశాల్లోనే చదివిలో నీట్ లో జాతీయ స్థాయి ర్యాంకు సాధించడం మామూలు విషయం కాదని, అది మానకొండూర్ నియోజకవర్గానికే కాకుండా మన జిల్లాకు గర్వకారణమన్నారు. మహేశ్ ను చూసి విద్యార్థులు స్ఫూర్థి పొందాలన్నారు.
ఎమ్మెల్యే సతీమణి విరాళం మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సతీమణి డాక్టర్ అనూరాధ లక్షా 50 వేల రూపాయల విరాళం అందించారు. 1987 మెడిసిన్ బ్యాచ్మెట్ల తో కలిసి సేకరించిన ఈ మొత్తాన్ని మహేష్ కు అందించిన 5.22 లక్ష రూపాయల్లోనే కలిపి డిపాజిట్ చేయడం జరిగింది. దీంతో మహేష్ ఐదేళ్ల కోర్సు కు సంబంధించిన చెల్లించాల్సిన పూర్తిస్థాయిలో ఫీజులు మొత్తాలు సమకూరినట్లయింది. ఫీజులకు పోగా మిగిలిన డబ్బును మహేష్ తన వ్యక్తిగత అవసరాలకు వాడుకోవాలని నిర్దేశించారు.

**ఎమ్మెల్యే దంపతులకు సన్మానం..**
పేద విద్యార్థి మహేష్ భారీ స్థాయిలో విరాళం సేకరించేందుకు దోహదపడిన మానకొండూర్ ఎమ్మెల్యే దంపతులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, డాక్టర్ కవ్వంపల్లి అనూరాధ లకు యూటీఎఫ్ జిల్లాశాఖ అధ్యక్షుడు ముల్కల కుమార్ శాలువాతో సత్కారించారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు మర్రి ఓదెలు యాదవ్, పులి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ గంగిపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు ఎం.రామకృష్ణ, పార్టీ నాయకులు రామిడి తిరుమల్ రెడ్డి, వాల అంజుత్ రావు, ముక్కెర సతీష్ కుమార్, డాక్టర్ పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఆర్. శ్రీనివాస్ రెడ్డి, కనకం లక్ష్మణ్, ముల్కల కుమార్, గొల్లెన కొమురయ్య, బండి మల్లేషం, బైరం సంతోష్, చెప్యాల శ్రీనివాస్, బుర్ర చంద్రాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో చేపట్టిన ధర్నాతో దేశం యావత్తు తెలంగాణ వైపు చూసింది..




**బి.ఆర్.ఎస్ నేత కవితకు బీసీలపై చిత్తశుద్ధి ఉంటే కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావుతో కలిసి ఢిల్లీలో ధర్నా చేయాలి..**

**బిజెపి పాలిత రాష్ట్రాల్లో బీసీ రిజర్వేషన్ల నుండి ముస్లింలను తొలగించాలని డిమాండ్ చేసే దమ్ము బండి సంజయ్ కి ఉందా..?**

**కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం..**

**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 10 (జనంసాక్షి) :**
కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి ఆదివారం రోజు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్తు మల్లేశం మాట్లాడుతూ..మా నాయకుడు రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్రలో భాగంగా బడుగు బలహీన వర్గాల సమస్యలను ప్రత్యక్షంగా వీక్షించి ఆనాడు మీరు ఎంతో మీకంత అనే నినాదాలు తీసుకువచ్చి రాహుల్ గాంధీ ఆలోచన మేరకు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ వేదికగా స్వాతంత్రానంతరం మొట్టమొదటిసారిగా మా ప్రియతమ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో 2024 నుండి 2025 సంవత్సర కాలంలో బీసీ కమిషన్ ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా కులగనున చేపట్టి విద్యా, ఉపాధి, ఉద్యోగ రంగాలలో అవకాశాలు కల్పించాలని, రాజకీయాలలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రెండు బిల్లులను అసెంబ్లీలో ఆమోదించి దానిని కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం కొరకు పంపించడం జరిగిందని తెలిపారు. మొన్నటి వరకు కేంద్ర ప్రభుత్వం ఆమోదించకపోతే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ఈనెల 6వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టడం జరిగిందని, ఉమ్మడి జిల్లాలో బీసీ వెల్ఫేర్ అండ్ ట్రాన్స్పోర్ట్ వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ ఇండస్ట్రియల్ మినిస్టర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు , ఎస్సీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నేతృత్వంలో కరీంనగర్ జిల్లా నుండి అందరూ ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ ఆ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయడం జరిగిందన్నారు.
ఆనాడు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టిన రోజున బిజెపి, బిఆర్ఎస్ ఆమోదించి ఈనాడు కేంద్ర ప్రభుత్వానికి బిల్లును పంపించిన తర్వాత బీసీల పైన వారికి ఎంత ప్రేమ ఉందో ఈరోజు బయటపడింది, నేడు బీజేపీ పార్టీకి చెందిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మరొక మంత్ర కిషన్ రెడ్డి, బీసీ రిజర్వేషన్ల నుండి మైనారిటీలను తీసినట్లయితే మేము బిల్లు ఆమోదింప చేస్తామని అన్నారు. బిజెపి నేత నరేంద్ర మోడీ ప్రాతినిధ్యం వహిస్తున్న గుజరాత్, ఉత్తరప్రదేశ్ లలో , ఆర్ఎస్ఎస్ కేంద్ర కార్యాలయం అయిన మహారాష్ట్రలో బిజెపి ప్రభుత్వమే కదా అధికారంలో ఉంది. ఆయా రాష్ట్రాల్లో బీసీ రిజర్వేషన్లలో ఉన్నటువంటి ముస్లింలను తీసేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్, నరేంద్ర మోడీ ని డిమాండ్ చేయాలని అంతే కాకుండా మన పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో బిజెపి మిత్రపక్షమైన టిడిపి పార్టీకి చెందిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని అక్కడ బీసీ రిజర్వేషన్లలో ఉన్న ముస్లింలను తొలగిస్తేనే మీతో మిత్రపక్షంలో కొనసాగుతామని మీరు వారిని డిమాండ్ చేయాలని కోరుతున్నామన్నారు. బండి సంజయ్ కుమార్ కి బీసీల పైన, దళితుల పైన గాని ఏమాత్రం విశ్వాసం, ప్రేమ ఉన్నట్లయితే, ఒక బిసి కాబట్టే కరీంనగర్ పార్లమెంట్ ప్రజలు నిన్ను రెండుసార్లు ఎంపీగా గెలిపించి అదేవిధంగా మంత్రి స్థాయి వరకు వెదిగే విధంగా ప్రోత్సహిస్తే మీకు ఏమాత్రం బీసీలపైన ప్రేమ ఉన్నా ఈ బీసీ బిల్లును ఆమోదింపజేసి నువ్వు ఈ బీసీల పైన కచ్చితంగా నీ వ్యక్తిత్వాన్ని నిరూపించుకోవాలని కోరుతున్నానన్నారు. అంతేకాకుండా డిసెంబర్ 2 రాజ్యసభలో ఆనాడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అయినటువంటి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ని ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలను దేశ ప్రజలు మరిచిపోలేదని, భారత రాజ్యాంగాన్ని నిర్మించే సమయంలో అంబేద్కర్ పురుషులతో సమానంగా మహిళలకు సమాన హక్కులు కల్పించాలని ఒక ఆలోచన చేయడం జరిగిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రశ్నించడం మీవల్ల కాకపోతే మన రాష్ట్రానికి కేంద్రం నుండి వచ్చే నిధులను తీసుకురావాలని అందు గురించి ప్రయత్నం చేయాలని కోరుతున్నామని, భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతుల సంక్షేమం కోసం 56 వేల కోట్లు ఖర్చుపెట్టిన ఘనత ఈ ప్రజా పాలన ప్రభుత్వానిదన్నారు. బిఆర్ఎస్ నేత ఎమ్మెల్సీ కవితకి ఏమాత్రం బీసీలపై చిత్తశుద్ధి ఉన్నా ఢిల్లీలో ధర్నా చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని మీరే కాకుండా మీ నాన్న కేసీఆర్, మీ బావ హరీష్ రావుని, మీ అన్న కేటీఆర్ ని అందరిని ఒప్పించి ఢిల్లీకి తీసుకువెళ్లి జంతర్ మంతర్ వద్ద కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించి మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కవిత ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు ఏం.డి. తాజ్, భానోతు శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, అబ్దుల్ రెహమాన్, జెల్లోజి రాజు, గంగుల దిలీప్, అడపసాగర్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సుడా వాణిజ్య సముదాయ భవనం శంఖుస్థాపనకు విచ్చేస్తున్న మంత్రులు



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 10 (జనంసాక్షి) :**
నగరంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో కెడిసిసి బ్యాంక్ ఎదురుగా సుడా వాణిజ్య సముదాయ భవనం రెండు దశలలో రెండు, రెండు మొత్తం నాలుగు కోట్ల రూపాయలతో నిర్మాణం సంబంధించి ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ (పాత మున్సిపల్ గెస్ట్ హౌజ్) సుడా నిధులు డెబ్బై తొమ్మిది లక్షలతో మౌలిక వసతులు ఆధునీకరణ పనులకు సంబంధించి శంకుస్థాపన కార్యక్రమాలు ఉన్నాయని సోమవారం ఉదయం 10 గంటలకు మొదట సుడా వాణిజ్య సముదాయం అనంతరం ఉదయం 10:30 గంటలకు ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ పనులకు శంకుస్థాపన చేస్తారని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ఎమ్మెల్యేలు, కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, సుడా వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, వివిధ హోదాలలో ఉన్న చైర్మన్లు, అధికారులు తదితరులు హాజరు కానున్నారని నరేందర్ రెడ్డి తెలిపారు.

## ముస్లింల ముసుగులో ఇస్లాం వ్యతిరేక శక్తుల నుంచి ఈమాన్ కాపాడుకోండి

అంశాలను తెరమీదకి తీసుకొచ్చి ముస్లింల ను తప్పుదోవ పట్టించి వారి ఇమాన్ విశ్వాసాలతో ఆటలాడుతున్నారని వీరి పట్ల ముస్లిం యువత ఐటీ సెక్టర్ లో పనిచేసే ముస్లింలు సోషల్ మీడియా ను విపరీతంగా వాడేటువంటి ముస్లిం యువత గుర్తుంచుకొని మరి వీరి పట్ల వీరి వీడియోల పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ వర్క్ షాప్ కు వచ్చినటు వంటి ఇస్లామీయ ధార్మిక పండితులకు, గ్రామీణ ప్రాంత ముస్లిం యువతకు టీ, టిఫిన్, స్నాక్స్,మధ్యాహ్న భోజనం, రాత్రి డిన్నర్ వంటి సదుపాయాలు నిర్వాహకులు కల్పించారు. మౌలాన అబ్దుల్ మోయిజ్ షామ్జి, మౌలాన వజిహొద్దీన్ లడ్డు, ముఫ్తి ఘియాస్ మోహియుద్దీన్, ముఫ్తి అబ్దుల్ ముఖీత్ ఉమ్రీ తదితరులు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మజ్లిస్ తహఫుజ్ ఖత్మె నబువ్వత్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మోహియుద్దీన్, కన్వీనర్లు షేక్ నయీమ్, ముక్తి షాకిరుద్దీన్, మిర్జా ఇమ్రాన్ బేగ్, హాఫీజ్ అబ్దుల్ రహీం, మౌలానా నజీర్ ఖురేషి, మౌలానా సోహెల్, ఖత్మే నబువ్వత్ కమిటీ సభ్యులు అహ్మద్ హిప్జి, కలీమ్ షరీఫ్, ముకరం, అబ్దుల్ రాఫె, తౌహీద్, ఇమ్రాన్ బేగ్, ముఫ్తి ఇంతియాజ్, మీడియా ఇంచార్జి మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సైకాలజిస్టుల మండలి ఏర్పాటుకు కృషి"

### ○ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హామీ



తెలంగాణ రాష్ట్ర సైకాలజిస్టుల మండలి ఏర్పాటు కోసం తెలంగాణ సైకాలజిస్టుల సంఘం చేస్తున్న కృషికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు పూర్తి మద్దతు తెలిపారు.ఆదివారం సిరిసిల్లలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో సైకాలజిస్టు మండలి ఏర్పాటు కు తన వంతు కృషి చేస్తానని అన్నారు.%టూా% ప్రతినిధులు రాష్ట్రవ్యాప్తంగా 2,500కు పైగా సైకాలజిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను, మండలి ఏర్పాటుతో కలిగే ప్రయోజనాలను గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, "మానసిక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్న ఈ కాలంలో సైకాలజిస్టుల పాత్ర అత్యంత కీలకం అని అన్నారు. మండలి ఏర్పాటుకు తాను అసెంబ్లీలో ప్రసా _విస్తానని, అవసరమైన మద్దతు ఇస్తాను" అని హామీ ఇచ్చారు. సైకాల జిస్టులకు చట్టబద్ధ గుర్తింపు మరియు లైసెన్సింగ్ వ్యవస్థ మానసిక ఆరోగ్య కేంద్రాలకు ప్రమాణపూర్వక నియంత్రణ వృత్తి అభివృద్ధి కోసం నిరంతర శిక్షణ, పరిశోధనకు ప్రోత్సాహం అవసరం అని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుకుంట్ల పున్నంచందర్, జిల్లా అధ్యక్షుడు వై. ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి సి హెచ్ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## అల్లిపూర్ లో గౌడ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షుడిగా... గంగదారి అంజన్న గౌడ్..



**రాయికల్ ఆగస్టు (జనం సాక్షి):** రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామం లోని గౌడ యువజన సంఘం నూతన కమిటీని సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా గంగాధరి అంజన్న గౌడ్, ఉపాధ్యక్షుడుగా బర్ల నరేష్, కోశాధికారిగా జి. శ్రీనివాస్ ప్రధానకార్యదర్శి బట్టు సాగర్, సలహాదారులుగా దోసారపు జనార్దన్, బర్ల లవన్, తిరుమల భూమయ్య, గొడ్డంల్ల రాజగోపాల్,తిరుమల మనోజ్, రేణుక గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గౌడ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తా గౌడ్ సంఘం అభివృద్ధి కోసం పాటుపడతామని తెలిపారు.